ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 03.08.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో 50 వేల కోట్ల రూపాయల వ్యయం కాగల 8 జాతీయ హై స్పీడ్ రోడ్ కారిడార్ ప్రాజెక్ట్ లకు ఆమోదం లభించింది.
2. 32వ అంతర్జాతీయ వ్యవసాయ ఆర్థిక శాస్త్రవేత్తల మహా సభను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు కొత్త ఢిల్లీలో ప్రారంభి.. మాట్లాడుతారు.
3. అమెరికా డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థిగా ప్రస్తుత దేశ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ నామినేషన్ ఖరారైంది.
4. పారిస్ లో జరుగుతున్న ఒలింపిక్స్ క్రీడల్లో ఈరోజు 8వ రోజున షూటింగ్, విలువిద్య, బాక్సింగ్, తెప్ప పోటీలు, గోల్ఫ్ విభాగాల్లో భారత క్రీడాకారులు పోటీ పడుతారు.

**PM CABINET**: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన నిన్న జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో 50 వేల 655 కోట్ల రూపాయల వ్యయంతో 936 కిలోమీటర్ల మేరకు 8 జాతీయ హైస్పీడ్ రోడ్డు కారిడార్ నిర్మాణ ప్రాజెక్ట్ లకు ఆమోదం లభించింది. ఈ సందర్భంగా నరేంద్రమోదీ సామాజిక మధ్యమంలో ఒక పోస్టు పెడుతూ.. ఈప్రాజెక్టులు భావిభారత అనుసంధానానికి ప్రభుత్వం సంకల్పాన్ని ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. కాగా కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి ఆశ్విని వైష్ణవ్ కేబినెట్ సమావేశం అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ... ఈ ప్రాజెక్టులు దేశ ఆర్థిక వృద్ధికి అనేక విధాలుగా ఉపయోగపడుతాయని, ఉపాధి అవకాశాలను బలోపేతం చేస్తాయని 2047 భారత దార్శనికతకు అనుగుణంగా ఇవి రూపుదిద్దుకున్నాయని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ ల కింద 88 కిలోమీటర్ల మేర ఆగ్రా-గ్వాలియర్ జాతీయ హైస్పీడ్ కారిడార్ లో 6 వరుసలు రోడ్డు నిర్మాణాన్ని 4 వేల 613 కోట్లరూపాయల వ్యయంతో నిర్మాణం-నిర్వహణ-బదిలీ BOT పద్ధతిలో చేపడుతారు. అలాగే 4 వరుసల ఖరగ్ పూర్- మోరెగ్రామ్ జాతీయ హైస్పీడ్ కారిడార్ నిర్మాణం కూడా ఈ ప్రాజెక్టులో ఉంది. (**NSD)**

**RS- PRIVATE RESOLUTION NEET :** నీట్, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ లను రద్దు చేసి , రాష్ట్ర

ప్రభుత్వాల ప్రమాణాల ఆధారంగా మెడికల్ అడ్మిషన్లను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ డీఎంకే సభ్యుడు ఎం. మహమ్మద్ అబ్దుల్లా చేసిన ప్రైవేట్ సభ్యుని తీర్మానంపై రాజ్యసభ నిన్న చర్చ చేపట్టింది. చర్చలో సభా నాయకుడు , కేంద్ర ఆరోగ్య మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా జోక్యం చేసుకుంటూ , వైద్య విద్యలోని వివిధ విభాగాల్లో ప్రవేశాల కోసం పటిష్టమైన , చాలా క్రమబద్ధమైన వ్యవస్థను నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్-నీట్ అందిస్తోంద ని అన్నారు . నీట్ చాలా మంచి మాధ్యమమని , దీని ద్వారా గ్రామాలు , మారుమూల ప్రాంతాల విద్యార్థులు MBBS, BDS లలో ప్రవేశాలు పొందవచ్చని , ఈ విధానాన్ని నిర్వీర్యం చేయవద్దని సభ్యులకు విజ్ఞప్తి చేశారు. గతంలో వైద్య విద్య బహిరంగ వ్యాపారంగా ఉండేదని నడ్డా అన్నారు. మెడికల్ కోర్సుల సీట్ల కేటాయింపుల కౌన్సెలింగ్‌లోనూ భారీ అవినీతి జరిగిందన్నారు. గతంలో 154 నగరాల్లో నిర్వహించిన నీట్ ప్రస్తుతం 571 నగరాలకు విస్తరించి, 270 శాతం పెరిగిందని నడ్డా సభకు తెలియజేశారు. అంతకుముందు తీర్మానంపై డీఎంకే సభ్యుడు ఎం. మహ్మద్ అబ్దుల్లా మాట్లాడుతూ ... నీట్ పరీక్ష సామాజిక న్యాయ సూత్రానికి పూర్తిగా వ్యతిరేకమని ఆరోపించారు. నీట్ పేపర్ లీక్ అంశాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. నీట్‌ను రద్దు చేసి వికేంద్రీకృత పరీక్షను ఎంచుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ తీర్మానాన్ని బిజెపికి చెందిన డాక్టర్ అనిల్ సుఖ్‌దేవ్‌రావ్ బోండే వ్యతిరేకించారు. కోర్సులలో ప్రవేశానికి ఏకరీతి పరీక్ష ప్రక్రియ ఉండాలనేది అందరి అభిప్రాయం అని అన్నారు. వివిధ భాషల్లో నిర్వహిస్తున్న నీట్ పరీక్ష స్వాగతించదగ్గ చర్య అని అన్నారు. కాంగ్రెస్‌కు చెందిన శక్తిసిన్హ్ గోహిల్ , ఏఐటీసీకి చెందిన జవహర్ సిర్కార్ , ఆప్‌కి చెందిన రాఘవ్ చద్దా, సీపీఐ(ఎం)కి చెందిన డాక్టర్ జాన్ బ్రిట్టాస్ తో సహా పలువురు సభ్యులు చర్చలో పాల్గొన్నారు. అయితే, చర్చ అసంపూర్తిగా మిగిలిపోయింది. అనంతరం సభను ఈరోజుకి వాయిదా వేశారు.
**(NSD)**

**PM-AGRI CONFERENCE :** 32వ అంతర్జాతీయ వ్యవసాయి ఆర్థిక శాస్త్రవేత్తల మహా సభను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు కొత్త ఢిల్లీలో ప్రారంభి.. మాట్లాడుతారు. మన దేశంలో 65 సంవత్సరాల తర్వాత ఈ సమావేశం జరగనుంది. సుస్థిరమైన వ్యవసాయ ఆధారిత ఆహార వ్యవస్థ దిశగా పరివర్తన అనే ఇతివృత్తంతో అంతర్జాతీయ వ్యవసాయి ఆర్థిక శాస్త్రవేత్తల సంఘం 6 రోజుల పాటు ఈ త్రైవార్షిక సమావేశాన్ని నిర్వహిస్తుంది. వాతావరణ మార్పు, ప్రకృతి వనరుల క్షీణత, పెరుగుతున్న ఉత్పత్తి ధరలు, ఘర్షణల వంటి భౌగోళిక సవాళ్లను ఎదుర్కొవడంలో సుస్థిరమైన వ్యవసాయానికి ఉన్న అవసరాన్ని ప్రస్ఫుటం చేసే లక్ష్యంతో ఈ మహా సభ జరుగుతుంది. ఈ మహాసభలో యువ శాస్త్రవేత్తలు, ప్రముఖ వ్యవసాయ వృత్తి నిపుణులు, తమ పరిశోధనలను సమర్పించడానికి, అంతర్జాతీయ నిపుణులతో సంప్రదింపులు జరపడానికి అవకాశం

లభిస్తుంది. దాదాపు 75 దేశాలకు చెందిన వెయ్యి మందికిపైగా ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొంటారు. **(NSD)**

**HEALTH MINISTRY-DENGUE :** దేశంలోని 9 ప్రభావిత రాష్ట్రాల్లో డెంగ్యూ వ్యాధి నివారణ, కట్టడి నిర్వహణ కోసం ప్రజారోగ్య వ్యవస్థ సంసిద్ధతపై కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి అపూర్వ చంద్ర నిన్న ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. దేశంలో 1996లో 3.3 శాతంగా ఉన్న డెంగ్యూ మరణాల సంఖ్య 2023 నాటికి 0.17 శాతానికి తగ్గిందని ఆయన తెలిపారు. డెంగ్యూని సమర్థవంతంగా నివారించేందుకు సంబంధిత శాఖల అధికారుల మధ్య మరింత సమన్వయం అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఈ మహమ్మారిని సకాలంలో ఆరికట్టేందుకు రాష్ట్రాలు, పురపాలక సంఘాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డెంగ్యూ ప్రబలడానికి అవకాశమున్న ప్రదేశాలను గుర్తించాలని, సంతానోత్పత్తి నివారణకు నిఘా పెంచాలని కోరారు. ఈ సమావేశంలో ఢిల్లీ, గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర, రాజస్థాన్, తెలంగాణ, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, రాష్ట్రాల ఉన్నతస్థాయి అధికారులు, కేంద్ర గృహనిర్మాణాల, పట్టణాభివృద్ధి శాఖ అధికారులు పాల్గొన్నారు. హైదరాబాద్ తో సహా 18 నగరపాలక సంస్థల అధికారులు ఈ సమావేశంలో వర్చువల్ గా పాల్గొన్నారు. **(NSD)**

**MEA - PREZ VISIT :** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 5 నుండి 10వ తేదీ వరకు మూడు దేశాలు ఫిజీ, న్యూజిలాండ్, తైమూర్-లెస్టేల పర్యటనకు వెళ్లనున్నారు. కొత్త ఢిల్లీలో నిన్న విదేశాంగ శాఖలో తూర్పు దేశాల వ్యవహారాల కార్యదర్శి జైదీప్ మజుందార్ మాట్లాడుతూ ... ఫిజీ, తైమూర్ లెస్టేలను భారత రాష్ట్రపతి సందర్శించడం ఇదే తొలిసారి అని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తూర్పు దేశాల ప్రాధాన్య విధానాన్ని ప్రకటించినప్పటి నుండి , ఆగ్నేయాసియా, పసిఫిక్ ప్రాంతంపై భారతదేశానికి చాలా ప్రత్యేక దృష్టి ఉందని ఆయన అన్నారు. ఈ మూడు దేశాలు యాక్ట్ ఈస్ట్ పాలసీ పరిధిలోకి వస్తాయన్నారు. ఈ పర్యటన సమయంలో, రాష్ట్రపతి ముర్ము ఫిజీ అధ్యక్షుడు కటోనివేరే , ప్రధాన మంత్రి సితివేని రబుకాతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహిస్తారు. ఫిజియన్ పార్లమెంటును ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించనున్నారు. అక్కడి భారత ప్రవాసులతో ద్రౌపది ముర్ము సంభాషించనున్నారు. ఫిజీకి భారతదేశం బలమైన అభివృద్ధి భాగస్వామిగా ఉంది. రెండవ విడతలో ఆగస్టు 8, 9 తేదీలలో రాష్ట్రపతి న్యూజిలాండ్‌ను సందర్శిస్తారని తెలిపారు. ఈ పర్యటనలో ఆమె గవర్నర్ జనరల్ సిండి కిరోతో ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహిస్తారు . ప్రధాన మంత్రి క్రిస్టోఫర్ లక్సన్‌ను కలు సుకుంటారు. రాష్ట్రపతి ముర్ము వెల్లింగ్టన్‌లో జరిగే అంతర్జాతీయ విద్యా సదస్సులో ప్రసంగిస్తారు. ఆక్లాండ్‌లో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. రక్షణ , భద్రతలో భారత్‌ను కీలక

భాగస్వామిగా న్యూజిలాండ్ గుర్తిస్తోందని మజుందార్ ఈ సందర్భంగా తెలిపారు. కాగా, పర్యటన చివరి దశలో, రాష్ట్రపతి ముర్ము ఆగస్టు 10వ తేదీన తైమూర్-లెస్టేను సందర్శించి, ఆ దేశాధ్యక్షుడు జోస్ రామోస్-హోర్టాతో ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహిస్తారు. తైమూర్-లెస్టే ప్రధానమంత్రి, కేరాలా "క్సానానా" గుస్మావో రాష్ట్రపతిని కలుసుకుంటారు. (**NSD)**

**US-DEMOCRAT NOMINEE :** అమెరికా డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థిగా ప్రస్తుత దేశ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ నామినేషన్ ఖరారైంది. ఆ పార్టీ జాతీయ కమిటీ అధ్యక్షుడు జామీ హారిసన్ ఈ మేరకు ప్రకటించారు. దేశ అధ్యక్ష ఎన్నికల పోటీల్లో డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థిగా నిలబడేందుకు కమలా హారిస్ అవసరమైనంత మేరకు పార్టీ ప్రతినిధుల మద్దుతు పొందారని ఆయన చెప్పారు. 4 వేల మంది ప్రతినిధులు కమలా హారిస్ ను పార్టీ ఏకైక అభ్యర్థిగా ఎన్నుకున్నారు. 2 వేల 350 ప్రతినిధుల మద్దుతును సంపాదించారు. గత నెలలో దేశ అధ్యక్షుడు జో బైడెన్ పార్టీ అభ్యర్థిగా అధ్యక్ష ఎన్నిక నుంచి తప్పుకుంటున్నానని ప్రకటించి.. తన స్థానంలో ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ కు మద్దతు తెలిపిన సంగతి తెలిసిందే. కాగా ఈ నెల చివర్లో షికాగో సభలో కమలా హారిస్ ను అధికారికంగా పార్టీ అభ్యర్థిగా ప్రకటిస్తారు. తనకు ఈ గౌరవం దక్కినందుకు కమలా హారిస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. అమెరికాలో అతి పెద్ద రాజకీయ పార్టీ అయిన డెమోక్రాటిక్ పార్టీ నుంచి దేశ అధ్యక్ష పదవికి పోటీ చేయనున్న మొట్టమొదటి నల్లజాతి, తొలి దక్షిణాసియా మహిళ కమలా హారిస్ అయ్యారు. రానున్న దేశ అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ను కమలా హారిస్ ఓడించగలిగితే ఆ దేశ తొలి మహిళ అధ్యక్షురాలుగా చరిత్ర సృష్టిస్తారు. **(NSD)**

**PREZ-GOVERNORS:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు రోజుల గవర్నర్ల సదస్సును కొత్త ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో నిన్న ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర సంబంధాలను రూపొందించడంలో కీలకపాత్ర పోషించే విస్తృతమైన అంశాలపైనా, సామాన్యులకు సంక్షేమ పథకాలు పెంచి అందిచడంపైనా ఈ సదస్సులో చర్చిస్తున్నారు. జాతీయ లక్ష్యాల సాధనకు కీలకంగా ఉపకరించే అంశాలపై సదస్సులో చర్చించేందుకు నిర్ణయించినట్లు రాష్ట్రపతి తెలిపారు. వాతావరణ మార్పు, గ్లోబల్ వార్మింగ్ వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. అమ్మ పేరుతో ఒక చెట్టు నాటే కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మలచేందుకు గవర్నర్లు కృషి చేయాలని కోరారు. **(NSD)**

**INDIAN CAMPAIGN-OLYMPICS :** పారిస్ లో జరుగుతున్న ఒలింపిక్స్ క్రీడల్లో ఈరోజు 8వ రోజున

భారత మహిళా జట్టు తమ ప్రతిభను చాటనుంది. షూటింగ్, విలువిద్య, బాక్సింగ్, తెప్ప పోటీలు, గోల్ఫ్ విభాగాల్లో పోటీ పడుతారు. షూటింగ్ లో మనుభాకర్ ఇప్పటికే మన దేశానికి రెండు పతకాలు సాధించిన క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించగా ఆమె మహిళల 25 మీటర్ల పోటీలో మూడో పతకం సాధించడానికి సంసిద్ధమయ్యారు. విలువిద్య రౌండ్ 16లో దీపికా కుమారి, జర్మనీకి చెందిన మైఖేల్ క్రోపెన్ తోనూ, భజన్ కౌర్ ఇండోనేషియాకు చెందిన డయ్ నండా కొరునిసాతోనూ తలపడుతారు. కాగా బాక్సింగ్ లో పురుషుల 71 కిలోల విభాగంలో ఈ రాత్రి నిషాంత్ దేవ్, మెక్సికోకు చెందిన మార్కో ఎలాన్సోతో పోటీ పడుతారు. అలాగే గోల్ఫ్ లో శుభాంకర్ శర్మ, గగన్ జిత్ భుల్లార్ లు మూడో రౌండ్ లోనూ, సెలింగ్ లో నేత్ర కొమానన్ మహిళల డింఘీ పోటీలోనూ, పురుషుల విభాగంలో విష్ణుశర్వనన్ పతకాల కోసం పోటీ పడుతారు. **(NSD)**

**CRICKET :** శ్రీలంకలోని కొలంబోలో గతరాత్రి ప్రేమదాస స్టేడియంలో జరిగిన భారత-శ్రీలంక జట్ల పురుషుల వన్డే సిరీస్ తొలి మ్యాచ్ టైగా ముగిసింది.

**PM CABINET :** Prime Minister Narendra Modi has said that Union Cabinet's approval of eight National High-Speed Road Corridor Projects at an expenditure of over 50 thousand crore rupees will have a multiplier effect on country's economic growth and will boost employment opportunities. In a social media post, Mr Modi said that it also highlights government's commitment to a futuristic and connected India. Earlier, the Cabinet Committee on Economic Affairs approved eight important National High-Speed Road Corridor Projects with a total length of nine hundred 36 kilometres at a total cost of 50 thousand 655 crore rupees. These projects will improve logistics efficiency, reduce congestion and enhance connectivity across the country. Briefing Media in New Delhi last evening, Union Information and Broadcasting Minister Ashwini Vaishnav said that these projects are in line with India's vision 2047. Under these projects, a six lane Agra - Gwalior National High-Speed Corridor of 88 kilometers will be developed on Build-Operate-Transfer (BOT) mode at a cost of 4 thousand 6 hundred 13 crore rupees. It will also include a four-Lane Kharagpur - Moregram National High-Speed Corridor. The two hundred 31 kilometre 4-lane access-controlled high-speed corridor between Kharagpur and Moregram will be developed in Hybrid Annuity Mode (HAM) at a cost of ten thousand two hundred forty seven crore rupees.

**RS- PRIVATE RESOLUTION NEET :** The Rajya Sabha today took up discussion on a private member resolution moved by DMK member M. Mohamed Abdulla urging the government to repeal NEET and NTA and revert to medical admissions based on the criteria of State Governments. Intervening in the discussion, Leader of the House and Union Health Minister Jagat Prakash Nadda said that the National Eligibility cum Entrance Test-NEET provides a robust and very systematic system for admissions in various disciplines of medical education. He appealed to the members not to undermine this system as NEET is a very good medium through which students from village and remote areas can get admissions in MBBS and BDS. He said, we should not undermine it. Mr Nadda said that previously, medical education had become an open business. He said, earlier students had to struggle to take multiple medical exams and spent large sums of money on them. He said, there was also significant corruption during the counselling process for seat allocation for medical courses. Mr Nadda informed the House that at present NEET is being conducted in 571 cities which was earlier held in 154 cities, registering an increase of 270 per cent. He also said that there has been a 65

percent increase in the number of students from social categories who secure seats through NEET. The Health Minister added that the exam is now conducted in 13 languages, and students from government schools have also benefited from this. He also said that this year, there are 17 perfect scorers in NEET-UG and they are from states, including Kerala, Tamil Nadu, Punjab, West Bengal, and Uttar Pradesh. Earlier speaking on the resolution, DMK member M. Mohamed Abdulla alleged that NEET examination is directly against the principal of social justice. He also raised the issue of NEET paper leak. He urged the government to repeal NEET and opt for decentralized examination. Participating in the discussion, Dr Anil Sukhdeorao Bonde of BJP opposed the resolution moved by DMK member saying that it was opinion of all that there should be uniform examination process for the admission in medical courses. He said the NEET examination which is being conducted in various languages is a welcome step. Other members including Shaktisinh Gohil of Congress, Jawhar Sircar of AITC, Raghav Chadha of AAP and Dr John Brittas of CPI(M) also participated in the discussion. However, the discussion remained inconclusive. Later the House was adjourned for the day.

**PM-AGRI CONFERENCE :** Prime Minister Narendra Modi will inaugurate the 32nd International Conference of Agricultural Economists (ICAE) in New Delhi today. Mr Modi will also address the gathering on the occasion. The Conference is being held in India after 65 years. The theme of the six-day triennial conference, organised by the International Association of Agricultural Economists, is Transformation Towards Sustainable Agri-Food Systems. It aims to tackle the pressing need for sustainable agriculture in the face of global challenges such as climate change, natural resource degradation, rising production costs and conflicts. The conference will highlight India's proactive approach to global agricultural challenges and showcase the nation's advancements in agricultural research and policy. The ICAE 2024 will serve as a platform for young researchers and leading professionals to present their work and network with global peers. It aims to strengthen partnerships between research institutes and universities, influence policymaking on both national and global scales, and showcase India's agricultural progress, including advancements in digital agriculture and sustainable agri-food systems. The conference will witness participation of around one thousand delegates from around 75 countries.

**HEALTH MINISTRY-DENGUE :** Union Health Secretary Apurva Chandra held a high-level meeting to review the preparedness of the public health system for the prevention, containment and management of dengue in nine high burden states. During the meeting, the Health Secretary said, fatality rate due to dengue in the country has reduced from 3.3 percent in 1996 to 0.17 percent in 2023. Mr Chandra stressed the need for cooperation among stakeholders for effective prevention of dengue and its control. The Secretary advised states and municipalities to remain vigilant for timely containment of any dengue outbreak. He also advised identification of the hot spots, increased vector surveillance and geotagging of the cases for taking preventive actions. The meeting witnessed the participation from the Ministry of Housing and Urban Affairs as well as Secretaries and high-level officials from the nine states of Delhi, Gujarat, Karnataka, Maharashtra, Rajasthan, Tamil Nadu, Telangana, Uttar Pradesh, and West Bengal. 18 municipal corporations including Ahmedabad, Bengaluru, Chennai, Delhi, Hyderabad, and Mumbai virtually participated in the meeting. The highest number of cases have been reported from Karnataka, Kerala, Tamil Nadu, and Maharashtra.

**PREZ VISIT-MEA :** President Droupadi Murmu will be on a three nation visit to Fiji, New Zealand and Timor-Leste from 5th to 10th of this month. Briefing media in Delhi yesterday, Secretary (East) Jaideep Mazumdar said this would be the first ever visit by the President of India to Fiji and Timor Leste. He said that ever since Prime Minister Narendra Modi enunciated his Act East Policy, the region of South East Asia and the Pacific has been a very special focus for India. He said all these three countries fall within the Act East Policy. President Murmu will visit Fiji on the first leg of the visit from

5th to 7th August. The Secretary (East) said India has completed 75 years of diplomatic presence in Fiji. During this vsiit, President Murmu will hold bilateral meetings with Fiji President Katonivere and Prime Minister Sitiveni Rabuka. President Murmu is scheduled to address the Fijian Parliament and interact with the Indian diaspora there. India has been a strong development partner of Fiji. President Murmu will visit New Zealand on 8th and 9th August on the second leg of her tour. The Secretary (East) said during the visit, she will hold a bilateral meeting with Governor General Cindy Kiro and meet Prime Minister Christopher Luxon. President Murmu will also address an International Education Conference in Wellington and address teh Indian diaspora in Auckland. Mr Mazumdar said New Zealand recognises India as a key partner in defence and security. On the last leg of the tour, President Murmu will visit Timor-Leste on 10th August and hold a bilateral meeting with President José Ramos-Horta. Prime Minister of Timor-Leste, Kay Rala "Xanana" Gusmão will call on President Murmu. Secretary (East) said India has age old and strong partnership with New Zealand. Timor Leste has been accepted as a member of ASEAN and it will become the 11th member of ASEAN. Mr Mazumdar said India has old and strong relationship with Fiji and Prime Minister Modi had launched the Forum for India-Pacific Islands Cooperation (FIPIC) in 2014 from Fiji.

**US-DEMOCRAT NOMINEE :** US Vice President Kamala Harris has effectively secured the Democratic party's Presidential nomination. The chair of the Democratic national committee, Jamie Harrison yesterday announced that Ms Harris has won enough votes from Democratic delegates to win the party's nomination for President. Kamala Harris was the sole candidate on the ballot for a five-day electronic vote of nearly 4,000 party convention delegates. She secured the support of 2,350 delegates. She ran unopposed in the virtual roll call after President Joe Biden ended his reelection bid last month and endorsed her. She will be officially crowned at a Chicago convention later this month. Ms Harris said, she was honoured to be the presumptive Democratic nominee for president of the United States. Kamala Harris is the first black and first South Asian woman to become the White House standard-bearer for a major US political party. If she defeats Republican nominee Donald Trump, she would be America's first female president. US Presidential elections are scheduled to be held in November this year.

**INDIAN CAMPAIGN-OLYMPICS :** India's women power will be on display on day 8th at the Olympic Games in Paris today. Indian athletes will be seen in action in the fields of Shooting, Archery, Boxing, Sailing and Golf. In **Shooting**, Manu Bhaker, who has already made history by becoming the first Indian to win two medals in single edition of Olympics, will eye for her third medal today as she will be in action in the finals of Women's 25 meters pistol event at **1 PM**. Bhaker has already won the bronze medals in Women's 10 meters pistol and Mixed team 10 meters pistol events at the Paris Olympics. In **Archery**, after dismal performances at the team events, Indian side will be looking forward to individual competitions. In Women's section, Deepika Kumari will face Michelle Kroppen of Germany, while Bhajan Kaur will take on Indonesia's Diananda Choirunisa in the Round of 16 at **1:52 PM**. In **Boxing,** India's Nishant Dev will lock horns with Marco Alonso Verde Alvarez of Mexico in the quarter-finals of Men's 71kg category tonight at **12:18 AM**. A win for Nishant in this match will secure another medal for India at Paris Games 2024. In **Golf**, Shubhankar Sharma and Gaganjeet Bhullar will be teeing up for round three. And in **Sailing**, Nethra Kumanan will be competing in Women's Dinghy event at **3:35 PM**, while another Indian sailor Vishnu Saravanan will also resume his campaign in the Men's Dinghy event at **3:50**